www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 22, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



## ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పదర మండల

# కొత్త కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.నిరంజన్, వి.లక్ష్మణ్

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 21:**

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పదర మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో పదర మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్య క్షులుగా ఆర్.నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా వి.లక్ష్మణ్, అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా కమల, కార్యదర్శిగా ఎస్.హరిలాల్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పదర మండ లంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ సల హా సూచనల మేరకు వారి సహకారంతో శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం నుండి వారికి బెనిఫిట్స్ వచ్చే విధంగా కృషి చేస్తాము అని తెలియజేస్తూ మాకు అప్పగించిన బాధ్యతను బాధ్యతగా నెర వేస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర్య మిగతా 2లో..



## పేద మహిళలకు వరం

# పోషణ్ అభియాన్..

### పోషకాహార ప్రాధాన్యత తెలిపేందుకే కార్యక్రమం..

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 21:**

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న మిగతా 2లో..



# అక్రమ కలప పట్టివేత

2లో..



## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి

# అహర్నిశలు కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- రామంతాపూర్ శ్రీనివాసపురంలో 77లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

2







# పేదలకు వరం పోషణ్ అభియాన్

(మొదటిపేజీ తరువాయి..)

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే పోషణ అభియాన్ కార్యక్రమం పౌష్టికార లోపంతో గర్భిణీలు చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారు ఈ సమస్యను తొలగించేందుకు సిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐసిడిఎస్ పథకం అంగన్వాడి ద్వారా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తుంది ...



గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు ఆహ్వానం అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖ తోపాటు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ మాసంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మాధవి, డిడబ్ల్యుఓ రాజేశ్వరి, సీడీపీఓ లక్ష్మి, కమల, పోషణ అభియాన్ పోషణ అభియాన్ కార్యకర్తలు విజ్ఞాన్, ప్రదీప్, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



# అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేయాలి

తొర్రూరు, (నేటి ఫోకస్న్యూస్)–సెప్టెంబర్ 21:

ఇంటర్ బోర్డు అధికారుల తప్పిదం వల్ల పలువురు అతిథి అధ్యాపకులను ప్రభుత్వం రెన్యువల్ చేయలేదని, వెంటనే వారిని రెన్యువల్ చేయాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ కోరారు.అతిథి అధ్యాపకుల రెన్యువల్ సమస్యపై శనివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. అతిథి అధ్యాపకుల రెన్యువల్ వ్యవహారంలో ఇంటర్ బోర్డు రాష్ట్ర ఫైనాన్స్ విభాగం కు తప్పుడు జాబితా ఇచ్చిందని, దానివల్ల 65 మంది అతిథి అధ్యాపకుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. జీవో నెంబర్ 1219 లో ప్రస్తుతం పని చేస్తున్న పోస్టులను చూపించ లేదన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆగస్టు వరకు పనిచేసిన పలువురు అతిథి అధ్యాపకుల ను రెన్యువల్ చేయకపోవడం సరికాదన్నారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం వల్ల పలు సబ్జెక్టులు బోధించేందుకు అధ్యాపకులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధ్యాపకులకు జరిగిన అన్యాయంపై ఇంటర్ బోర్డు కమిషనర్ జెడి ఆర్జెడి అధికారులను కలిసినా న్యాయం చేయకపోవడం సరికాదన్నారు. పలువురు అధ్యాపకులను రెన్యువల్ చేయకపోవడం వల్ల ఆయా సబ్జెక్టుల తరగతులు నిలిచిపోయాయన్నారు. సబ్జెక్టు బోధించేవారు లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ బోటనీ ఎకనామిక్స్ జువాలజీ సబ్జెక్టులు సాంక్షన్ పోస్టులు అయినప్పటికీ ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఫైనాన్స్ అప్రూవల్ లేదని అధికారులు చెప్పడం భావ్యం కాదన్నారు. తొర్రూరు కళాశాలలో ఫిజిక్స్, బాటని గెస్ట్ లెక్చరర్ లను వెంటనే రెన్యువల్ చేయాలన్నారు. బోర్డు అధికారుల తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, వెంటనే అతిథి అధ్యాపకులను అందరినీ రెన్యువల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివరామకృష్ణ, అలీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కడగుట్ట తండాలో పోషణ అభియాన్
# అవగాహన సదస్సు

కొడకండ్ల, ఫోకస్ న్యూస్–సెప్టెంబర్ 21:

మండల కేంద్రంలో కడగుట్ట తండాలో పోషణ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ అవగాహన సదస్సులో ఏఎన్ఎం సైదమ్మ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు పౌష్టిక పోషణ ఆహారాన్ని అందించాలని మరియు పోషణ లోపం పిల్లల్లో కనిపించకూడదు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక పోషణ్ విధానాన్ని తెలియజేశారు అదేవిధంగా మన ఇంట్లోనే స్వచ్ఛమైన ఆహార పదార్థాలను తయారు చేసుకొని తినాలి అలాగే ఆరు బయట ఆహార పదార్థాలను తీసుకోకూడదు అలా తీసుకోవడం వలన మనం అనేక రోగాలకు గురి అవుతాము మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు సీజన్లో వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి తాజాగా ఉన్న పండ్లు కూరగాయలను తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభ గ్రామ కార్యదర్శి జ్యోతి ఆశ వర్కర్ కవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పదర మండల నూతన కమిటీ ఎన్నిక..

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ లాల్ సింగ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ బిచ్య నాయక్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కృష్ణ య్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లికార్జున్ జిల్లా అసోసియేట్ గోవింద్ వివిధ మండల తాజా మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందులాల్ కే. తులసిరామ్ ఎన్.గోపాల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అమ్రాబాద్ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శంకర్ డి.నిరంజన్ హరిలాల్ మహిళ ఉపాధ్యాయులు, తిరుపతమ్మ, కృష్ణవేణి, రేణుక, నీలాబాయి, జానకి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

తొర్రూరు, (నేటి ఫోకస్న్యూస్)–సెప్టెంబర్ 21:

అక్రమంగా తరలిస్తున్న కలపను అటవీశాఖ అధికారులు శనివారం మండల పరిధిలో పట్టు కున్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ శివారు లో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను ఎఫ్ ఆర్ ఓ రేణుక ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అక్రమ కలప తరలింపు పై విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది బృందాలుగా విడివడి తనిఖీలు చేపట్టారు. కేసముద్రం నుంచి వరంగల్ వైపుగా వెళ్తున్న మామిడి కలపతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెంబడించి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. 60వేల విలువచేసే 12టన్నుల మామిడి దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. డ్రైవర్ సుభాన్ పై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో డిఆర్ఓ సక్రాం, బీట్ ఆఫీసర్ కొట్టం జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

నేటి ఫోకస్ న్యూస్, రామంతాపూర్:

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతా పూర్ శ్రీనివాసపురంలో 77లక్షలతో సిసి రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఉప్పల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరం శంకర్, పవన్, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల అగస్త్య ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి / సెప్టెంబర్21:**

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పిల్లలకు సైన్స్ పట్ల అభిరుచి పెరిగేలా సాంకేతికతను వాడుకుని పిల్లలకు సైన్స్ కాన్సెప్ట్ ఎక్స్ ప్లెయిన్ చేసి సైన్స్ ఎగ్జిబిషన్ లో పిల్లల చేత ప్రాజెక్ట్స్ నీ అందరికీ అర్థం అయ్యేలా చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్లన పిల్లలకు సైన్స్ పాఠాలు మరింత అర్థం అవుతాయని ప్రిన్సిపాల్ శ్రీజన తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీజన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆటో ప్రమాదంలో గాయపడిన పిల్లలను పరామర్శించిన ఎమ్మెల్యే జారే, బత్తుల అంజి

**ములకలపల్లి, నేటి ఫోకస్ న్యూస్:**

ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామం వద్ద మూడు రోజుల క్రితం స్కూల్ పిల్లల ఆటో ప్రమాదం జరిగి గాయపడి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్న పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాస్పి టల్‌కు వెళ్లి పరామర్శించారు. శుక్రవారం రోజున ప్రస్తుత పరిస్థితి స్వయంగా తెలుసుకొని డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించమని సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఏమైనా సమస్య ఉంటే అండగా నిలుస్తామని భరో సా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న తాటి

**ములకలపల్లి, నేటి ఫోకస్ న్యూస్:**

ములకలపల్లి మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ గ్రామంలో ఇమ్మానియేల్ సోదరుడు బొప్పిడి సురేష్ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్, బైటి రాజేష్, నరటి రమేష్, గుమ్మడి, దేవస్వామి, నందు, పాల్గొన్నారు.





### గంజాయి డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం.. యువతరాన్ని కాపాడుకుందాం..

# నవ సమాజాన్ని నిర్మిద్దాం..

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ సెప్టెంబర్ 21:**

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అచ్చంపేట టౌన్‌లో ప్రగతి బీడీ కాలేజీలో డ్రగ్స్ గంజాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట సీఐ రవీందర్ టౌన్ ఎస్ఐ ఇంద్ర,ట్రస్మా ప్రైవేట్ స్కూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అలరాజు సోషల్ సర్వీస్ సామాజిక కర్త నూకల శంకర్ బాబు కళాశాల ప్రిన్సిపల్ జగపతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఐ రవీందర్ మరియు ఎస్సై ఇంద్ర మేడం మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని వారు అన్నారు. దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం ఉందని వారు అన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత శక్తి పెడదారి పడుతుందని వారు ఆరోపించారు. డ్రగ్స్ గంజాయి వాడటం వంటి మత్తు వ్యసనాలకు దూరం చేయకుండా సమాజం అభివృద్ధి చెందని వారు సూచించారు. బడి పిల్లల నుండి యూనివర్సిటీ స్టూడెంట్ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు మరియు సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు ఈ మత్తు బానిసలు అవుతున్నారని



వారు గుర్తు చేశారు. నేటి సమాజంలో గంజాయి కొన డానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేర్చిన ఉదంతాలు ఎన్నో సమాజంలో కనిపిస్తున్నాయని వారు అన్నారు. డ్రగ్స్‌కి అలవాటు పడిన వారికి మానవ ప్రపంచంతో సంబంధాలు ఉండవని మంచి చెడు విచక్షణ కనిపించదని వారు అన్నారు. నేటి యువత డ్రగ్స్ మాయలో పడి అక్రమ వినియోగానికి చట్టవిరుధ్య మైన డ్రగ్స్ రవణకు పాల్పడుతున్నారని వారు గుర్తు చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ.. డ్రగ్స్ గంజాయి సమస్యకు శాశ్విత పరిష్కారాలు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు విద్యార్థులకు యువతకి ప్రజా చైతన్యం కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. విద్యాసంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణాల దారులకు సైతం డ్రగ్స్ గంజాయి అమ్మితే కఠినమైన చర్యలు ఉంటాయని వారికి హెచ్చరించాలని కోరారు పట్టణాలలో గ్రామాలలో డ్రగ్స్ గంజాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వారు యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సుల్తాన్, రవి,శివ,రాజు, శంకర్,మహేష్ పాల్గొన్నారు.

### చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో

# మౌలిక వసతులు కరువు

- 600మంది విద్యార్థులకు కేవలం మూడు బాత్రూంలు మాత్రమే
- విద్యాశాఖ అధికారులు స్పందించాలి
- చిలుకానగర్ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. దాదాపు 600మంది విద్యార్థులకు కేవలం మూడు బాత్రూంలు మాత్రమే ఉన్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు చిలుక నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ దృష్టికి తీసుక వెళ్లడంతో వెంటనే స్పందించిన గోనె శ్రీకాంత్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి స్కూల్ వద్దకు వెళ్లి స్కూల్లో ఉన్న అనేక సమస్యలపై ప్రిన్సిపాల్ తో మాట్లాడడం జరిగింది. ఈ విషయానికి స్పందించిన ప్రిన్సిపాల్ స్కూల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని ఆయన తెలిపారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి చిలుకానగర్ స్కూల్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని గోనె శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్కూల్లో కొంతమంది దాతల సహకారంతో ప్రైవేటు టీచర్లను ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



